



# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

గురువారం 10 అక్టోబర్ 2024

4 పేజీలు




## రైతుల అభివృద్ధే

# కూటమి ధ్యేయం



### మంత్రి నాదెండ్ల

- రాష్ట్రవ్యాప్తంగా 3400 రైతు సేవా కేంద్రాల ద్వారా 32 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయనునన్నాం
- రూ.1,674 కోట్ల ధాన్యం కొనుగోలు పక్క ఎన్నో రైతులకు చెల్లించాం.
- 17 నుంచి 22 శాతం వరకు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ముందుకు రావడం అభినందనీయం
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన..
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




**కొవ్వూరు రూరల్, అక్టోబర్ 9 మనం న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా 3400 రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం సేకరణగ 32 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు సిద్ధంగా సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. బుధవారం కొవ్వూరు మండలం కాపవరంలో రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు.

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రైతులు పడుతున్న కష్టాలను తమ పర్యటనలో చూడడం జరిగిందన్నారు. రైతులకి అండగా, భరోసా నిలవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు అండగా ఉండాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వ బకాయిలు రూ.1,674 కోట్ల ధాన్యం కొనుగోలుకు చెల్లించాలని నిర్ణయం తీసుకుని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు అందించి ఆదుకున్నామన్నారు. గత 5 ఏళ్లలో 2800 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వం సివిల్ సప్లై శాఖకు భవిష్యత్తులో వొచ్చే ఆదాయాన్ని చూపించి, 45,500 కోట్లను అప్పు చేసారన్నారు. నిజాయితీగా పనిచేసి దేశానికి రైతే రాజు అన్న విధానంలో ప్రభుత్వం పని చెయ్యడం జరుగుతోందని, అదే ఆలోచనతో ముందుకు రావడం జరిగిందన్నారు. సింగిల్ విధానంలో రైతులను ఆదుకోవాలని నిర్ణయంఅన్నారు.

5 లక్షల 50 వేల మంది రైతులు ఖరీఫ్ సీజన్ సాగు చెయ్యడం జరిగిందన్నారు. వారందరినీ ఆదుకోవడం లక్ష్యంగా పని చెయ్యడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3400 ఆర్ఎస్కేల ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం సేకరణ 32 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం (మిగతా 2లో..

## మద్యం షాపుల దరఖాస్తుల గడువును అక్టోబరు 11 వరకు పొడిగించిన అబ్కారీ శాఖ



- అక్టోబరు 12, 13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన ..
- 14వ తేదీన మద్యం షాపుల కోసం లాటరీ నిర్వహణ
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, అక్టోబర్ 9, మనం బ్యూరో :** విభిన్న వర్గాల నుండి అందిన వినతుల మేరకు మద్యం షాపుల కోసం నిర్దేశించిన దరఖాస్తుల సమర్పణ గడువును ప్రభుత్వం అక్టోబరు 11 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అన్ లైన్ తో సహా అన్ని విధానాలలో 11వ తేదీ రాత్రి 7.00 గంటలలోపు దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. అక్టోబరు 12, 13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, 14వ తేదీ మద్యం షాపుల కోసం లాటరీ తీస్తారని తెలిపారు. అదే రోజు కేటాయింపు ప్రకియను పూర్తి చేస్తామని, అక్టోబరు 16 వ తేదీ నుండి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రవేటు మద్యం షాపులు అం దుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని 175 మద్యం షాపు లకు బుధవారం సాయంత్రం నాటికి సుమారు 3,200 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. కాబట్టి ప్రతి దరఖాస్తుదారునికి లాటరీ నిర్వహించే ప్రదేశం, సమయం వివరాలు వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహణ నిబంధనల మేరకు పటిష్టవంతంగా పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎక్సైజ్ అధికారులకు సూచించారు.



## కుమార్తె వివాహా ఆహ్వాన పత్రిక వైయస్ జగన్మోహన్ రెడ్డికి అందించిన తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 9 మనం న్యూస్ :** తమ కుమార్తె వివాహా ఆహ్వాన పత్రికను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డికి అందించి వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఆహ్వానిచారు.

ఈనెల 16వ తేదీన జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్తతన్నీరు నాగేశ్వరరావు శ్రీమతి సుధారాణి గార్ల ఏకైక కుమార్తె సారూప్య వివాహం విజయవాడలో జరగనున్నది. ఈ సందర్భంగా బుధవారం తాడేపల్లిలోని జగన్ మోహన రెడ్డి నివాసానికి కుటుంబ సమేతంగా చేరుకొని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి వివాహ ఆహ్వాన పత్రిక అందించి తమ కుమార్తె వివాహానికి రావాల్సిందిగా సాదరంగా తన్నీరు నాగేశ్వరరావు ఆహ్వానాన్ని అందించారు.

## దళారుల చేతుల్లో రైతులు నష్టపోకుండా

# మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలి




- జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు
- రైతులు తమకు నచ్చిన మిల్లుకి ధాన్యం సరఫరా చేసుకోవచ్చు (అమ్ముకోవచ్చును).
- ధాన్యం మిల్లుకు తోలిన 48 గంటల్లో రైతులు ఎకౌంట్లో డబ్బులు జమ.

**పోడూరు, అక్టోబర్ 9 మనం న్యూస్ :** ధాన్యం కొనుగోలుపై మూడవ విడత అవగాహన కార్యక్రమం పోడూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు ధాన్యం కొనుగోలు విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, విఆర్ఓలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మద్దతు ధర ఒక క్వింటాకి సాధారణ రకం 2300 రూపాయలని, 2320 రూపాయలు అని తెలియజేశారు. మరీ ముఖ్యంగా రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లుకు ధాన్యం సరఫరా చేసుకోవచ్చు అని,ధాన్యం మిల్లులకు తోలిన 48 గంటలలో రైతులు ఎకౌంట్లో డబ్బులు జమ అవుతాయని తెలియజేశారు. దళారుల చేతుల్లో రైతులు నష్టపడి మోసపోకుండా ప్రతి రైతు మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు, అలాగే మిల్లులకు ధాన్యం సరఫరా చేసే వాహనాలను వెంటనే రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాలకొల్లు సహాయ వ్యవసాయ సంచాలకులు అడ్డాల పార్వతి, మండల తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్,ఎంపీడీవో బి మంగ కుమారి, మండల వ్యవసాయ అధికారి జి సత్యనారాయణ, సిఎస్ డిటికె నాగదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు (వీఆర్వోలు), అగ్రికల్చర్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సొసైటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి కూటమి ధ్యేయం




(మొదటిపేజీ తరువాయి)

కొనుగోలు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే అన్ని కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. రైతు పండించే పంటను వారి ఇష్టానికి అనుగుణంగా కొనుగోలు చేపట్టనున్నామన్నారు. రైతుకు గిట్టుబాటు ధర లక్ష్యంగా దళారుల ప్రమేయం లేకుండా చర్యలు మద్దతు ధర కంటే ఎక్కువ చెల్లించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చెయ్యాలని మిల్లర్ల ను కోరడం జరిగిందని స్పష్టం చేశారు. 17 నుంచి 22 శాతం వరకు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 220 రైతు సేవా కేంద్రాల లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం వున్నా 3 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేస్తాన్నారు. జిల్లా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ అధ్యక్షులు విభజన సమయంలొ ఎంతో విజ్ఞతతోగా సభా పతిగా వ్యవహరించిన తీరు నిదర్శనం అన్నారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా అన్నపూర్ణ గా పేరుగాంచిన తూర్పు గోదావరి జిల్లాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా ఒక మంచి పరిణామానికి శ్రీకారం చుట్టారన్నారు. రైతులకి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేసే విధానంలో ధాన్యం కొనుగోలు చేపట్టడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు భరోసా ఇచ్చిన దాఖలాలు లేవని, నేడు రైతు సేవా కేంద్రాల పేరు మార్పు చేసి, రైతులకి మద్దతుగా నిలిచేలా అడుగులు వేయడం జరుగుతోంది అని పేర్కొన్నారు. జూలై నెలలో ప్రకృతి విపత్తుల సమయములో నష్ట పోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగిందన్నారు. మరోసారి ఆగష్టు సెప్టెంబరు నెలలో సంభవించిన అధిక వర్షాలు వల్ల దెబ్బతిన్న రైతులకి త్వరలో మరోసారి ఇన్పుట్ సబ్సిడీ విడుదల చెయ్యనున్నట్లు తెలిపారు. ప్రజలకి మెరుగైన సేవలు అందించే ఆలోచన తో కూటమి ప్రభుత్వం లో అన్ని స్థాయిలో పని చెయ్యడం జరుగుతోందని అన్నారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, రాష్ట్రంలోనే తొలిసారిగా 2024-25 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు జిల్లాలో ప్రారంభించడం పట్ల పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. మిల్లుల మ్యాపింగ్ రైతుల ఇష్టం అనుసరించి కేటాయింపు జరపాలని నిర్ణయించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గతంలో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది కాదన్నారు. రైతు బాగుంటునే దేశం బాగుంటుందని నమ్మిన కూటమి ప్రభుత్వం ఆదిశగా రైతులను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంద జేస్తున్నామన్నారు. మిల్లర్లు, రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కారం చెయ్యాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయవలసినదిగా శాసన సభ్యులు కోరడం జరిగింది. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, గత ప్రభుత్వానికి అండ దండగా ఉన్న రైస్ మిల్లర్లు మాత్రమే ప్రయోజనం పొందారని పేర్కొన్నారు. జొన్నలు సజ్జలు వంటి చిరు ధాన్యాలు కూడా అందుబాటులోనికి తీసుకుని రావాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో రేషన్ దుకాణాలు ద్వారా పంపిణీ చేసిన 10 కేజీల బియ్యం బ్యాగుల పై విచారణ చేపట్టాలని కోరారు. కాపవరం కు చెందిన రైతు సుంకర ఏడుకొండలు నుంచి తొలి ధాన్యం కొనుగోలు ను చెయ్యడం జరిగింది. అంతకు ఆర్ ఎస్ కె ఆవరణ లో మొక్కను నాటడం జరిగింది. అనంతరం జ్యోతి ప్రజ్వలన తో సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఎం.డి మన జీర్ జిలాని సమూన్, కమీషనర్ జి వీర పాండ్యన్, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో సుస్మిత రాణి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ టి.రాధిక, డీఎస్ఓ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, స్థానిక రైతులు, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యం సీజ్

- రేషన్ బియ్యం మాఫియా పై ఎంత చర్యలు తీసుకున్న ఇంకా అక్రమ దందా ఆగట్లేదు.
- నల్లజర్ల మండలం అనంత పల్లి గ్రామంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైస్ మిల్లును, ఫ్లోర్ మిల్లుల తనిఖీలు








నల్లజర్ల అక్టోబర్ 9 మనం న్యూస్ : నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామంలో శ్రీ వెంకట సత్యనారాయణ గణేశ్ రైస్ మిల్ అండ్ ఫ్లోర్ మిల్ బుధవారం రాత్రి తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టు కేంద్రముగా 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం విదేశాలకి పంపే ప్రయత్నంన్ని అడ్డుకుని సీజ్ చెయ్యడం జరిగింది. అందుకు కారణం అయిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా కాకినాడ కేంద్రంగా ఆఫ్రికా దేశాలకి ఎఫ్ పి షాప్ లు బియ్యం తరలింపు. గత ఐదేళ్ళ కాలంలో గత ప్రభుత్వం పెద్ద ఎత్తున బియ్యం తరలించి,ఆ పార్టీ నేతలు లాభపడడం జరిగింది. ఈ నెట్ వర్క్ ను ఛేదించడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. చట్ట ప్రకారం బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదు. బియ్యం అక్రమ రవాణా నివారించే మంచి ఆలోచనాతో ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. ఇంకా రెండు మూడు మిల్లుల పై ఆరోపణలు ఉన్నాయి.... ఈరోజు రాత్రి వాటిని కూడా తనిఖీలు నిర్వహించి బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తాం. బియ్యం అక్రమ రవాణా చేసి లబ్ది పొందేందుకు ఎవ్వరూ ప్రయత్నం చేసినా ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదు.

# పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని



**కైకలూరు, అక్టోబర్ 9 మనం న్యూస్ :** కైకలూరు మండలం వరాహపట్నం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వీరా బత్తిన సుధ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాల్గొని మంచి ఆరోగ్యాన్ని పొంది టిడిపి పార్టీలో అంచలంచలుగా ఎదగాలని కోరారు. బుధవారం సుధ గృహంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దీర్ఘాయువుతో పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో స్వయంగా ఎమ్మెల్యే పాల్గొనడంతో ఆ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధాకృష్ణ, కైకలూరు గ్రామ సర్పంచ్ మేరీ నవరత్నకుమారి-ప్రసాద్, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, బి.ఎలీషా రావు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న వైద్య ఖర్చులను ఎదుర్కొనేలా

# ఎస్బీఐజి హెల్త్ సూపర్ టాప్-అప్' పాలసీ






**గాంధీనగర్, అక్టోబర్ 9 మనం న్యూస్ :** ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ తమ నూతన 'ఎస్బీఐజీ హెల్త్ సూపర్ టాప్-అప్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్లాన్ ను తమ ప్రాథమిక ఆరోగ్య బీమా పాలసీతో పాటుగా దీనిని పాలసీదారులు ఎంచుకోవచ్చు. తమ ప్రస్తుత పాలసీని మెరుగుపరుచుకోవాలని కోరుకునే వ్యక్తులకు, వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా వారి కవరేజీని పొందేందుకు ఇది అనుమతిస్తుంది. వ్యక్తులు ఊహాతీత వైద్య పరిస్థితిని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేందుకు అవసరమైన ఈ పాలసీ భరోసాను అందిస్తుంది. ఈ ప్లాన్ 5 లక్షల నుండి 4 కోట్ల వరకు బీమా మొత్తంతో రెండు ప్లాన్‌లను అందిస్తోంది. అలాగే, ఇది అధిక నికర విలువ గల వ్యక్తులు లేదా విస్తృతమైన బీమా కవరేజీని కోరుకునే కుటుంబాల అవసరాలను తీరుస్తుందని ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రొడక్ట్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం బ్రహ్మజోస్యుల వెల్లడించారు.

# భవానీ భక్తుల పాలిట ఆపద్బాంధవుడు పుట్టగుంట సతీష్ కుమార్





**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 9 మనం ప్రతినిధి :** బాపులపాడు మండలం బొమ్ములూరులో కొనసాగుతున్న పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరంకు సుదూర ప్రాంతాల నుంచి విజయవాడ ఇంద్రకీలాద్రీకి వెళుతున్న భవానీ భక్తులు సేద దీరడంతో పాటు, 24 గంటలు ఆహారం సమకూర్చేలా వరసగా 15వ ఏడాది శిబిరం ఏర్పాటు చేశారు. పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ ..కాలినడకన వస్తూ పాదాలకు బొబ్బలు రావడంతో వారికి స్వయంగా పుట్టగుంట సతీష్ కుమార్ సపర్యలు చేశారు. బుధవారం రాత్రి శిబిరంలో లయన్స్ క్లబ్ గవర్నర్ గద్దె శేషగిరిరావు, శ్రీనివాసరెడ్డి , పుట్టగుంట కుమారుడు ఆతీష్ తదితరులు పాల్గొని తమ సేవలందించారు.

# ఘనంగా పూజా కార్యక్రమాలు



**ముమ్మిడివరం, అక్టోబర్ 9 మనం న్యూస్ :** మండల పరిధిలోని చిన్న కొత్త లంక గ్రామం నందు గ్రామ సర్పంచ్ పొత్తూరి ఉమా రాణి వర్మ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఏడవ రోజు అమ్మవారు సరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం పూజ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులు కు పెన్నులు, పుస్తకాలు, పాడ్స్ పంపిణీ చేశారు.

# చదువుల తల్లికి చిన్నారులచే పూజలు



**కాట్రేనికోన, అక్టోబర్ 9 మనం న్యూస్ :** శరన్నవరాత్రులలో భాగంగా చిర్రయానం గ్రామంలోని కనకదుర్గ ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ఓలేటి నాగేశ్వరరావు దంపతులచే ప్రముఖ పురోహితులు పెద్దింటి వ్యాసమూర్తిశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషంగా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు సరస్వతీ అలంకారంలో కొలువుదీరిన అమ్మవారికి గ్రామంలోని బాలబాలికలు పాల్గొని జ్ఞానాన్ని, విద్యని ప్రసాదించాలని అమ్మని వేడుకుంటూ పుస్తకాలు పెన్నులు పెట్టి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దంపతులు, మాజీ సర్పంచ్ అంగాని నరసింహమూర్తి, పూజారి వర్మ, లక్ష్మీ, నాగరాజు, స్రవంతి, మైధిలి, సంగీత దశరధుడు లతో బాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# మీకోసంలో వచ్చిన ఫిర్యాదులను సమన్వయంతో వేగవంతంగా పరిష్కరించాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**పోడూరు, అక్టోబర్ 9, మనం న్యూస్ :** బుధవారం పోడూరు మండల తాహసిల్దార్ కార్యాలయంను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులు పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకోసంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతను ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని మండల స్థాయి అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి దిశా నిర్దేశములు చేశారు. మండల కమిటీ సమన్వయంతో పనిచేసి ప్రతి వారము మండల లెవెల్ లో మీటింగ్ ఏర్పాటుచేసి మండల స్థాయిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల తాసిల్దార్ సయ్యద్ మౌలాల పజిల్, ఎంపీడీవో కుమారి, మండల స్థాయి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కర్లపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ



జగ్గయ్యపేట అక్టోబర్ 9 మనంన్యూస్ : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ స్వామి రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో హెచ్ఐవి బాధిత పిల్లలకు అక్టోబర్ మాసానికి పౌష్టికాహారాన్ని, దుప్పట్లు బుదవారం కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం లో అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగించను నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరు వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేస్తున్నామని అన్నారు. కాగా ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరరావు , శ్రేయసు ప్రతినిధి లక్ష్మి, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసిన తెలుగు యువత అధ్యక్షుడు



**మైలవరం, అక్టోబర్ 09 మనం న్యూస్ :** దేవీ నవరాత్రుల్లోని ప్రాముఖ్యమైన మూలా నక్షత్రం సందర్భంగా దేవుడి చెరువులోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద తెలుగు యువత అధ్యక్షుడు లంక లితిష్ ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు చదువులు పట్ల శ్రద్ధ శక్తులు కలిగి చిన్న వయసు నుండే భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోతెలుగు యువత, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమెజాన్ ఇండియాలో అంతరాయం లేని విక్రేత అనుభవపు హామీ



**గాంధీనగర్, అక్టోబర్ 9 మనం న్యూస్ :** పండుగ సీజన్ ప్రారంభం కావడంతో, తన ఉద్యోగులు, అసోసియేట్‌లు, భాగస్వాములను పండుగ సమయంలో, అంతకు మించి వేగవంతమైన, నమ్మదగిన వినియోగదారుని, విక్రేత అనుభవాలను అమెజాన్ ఇండియా వేడుక చేసుకుంటోంది. అమెజాన్‌లో సీనియర్ మేనేజర్, మార్కెటింగ్, సెల్లర్ సక్సెస్ రిషి సైకియా, ఆరేళ్లుగా కంపెనీలో పని చేస్తూ, కంపెనీ వృద్ధికి సహకరించారు. ఐఐఎం బెంగుళూరు నుంచి ఎంబీఏతో పాటు సేల్స్, మార్కెటింగ్, జనరల్ మేనేజ్‌మెంట్‌లో రిషికి ఉన్న నైపుణ్యంతో పాటు ఆయనకు ఉన్న సుసంపన్నమైన వ్యాపార చతురతను, భారతదేశంలోని వినియోగదారు. ల్యాండ్‌స్కేప్‌పై లోతైన అవగాహనను పెంపొందించుకోవడానికి వీలు కల్పించింది. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లో నిర్వహించిన విధులు ఆయన 20 ఏళ్ల అనుభవాన్ని సుసంపన్నం చేసింది. పండుగ సీజన్ వంటి అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో అమెజాన్ కస్టమర్ సెంట్రిక్ మిషన్‌కు మద్దతు ఇస్తుందని రిషి వివరించారు.

# సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన నాగ సత్యమ్మ అమ్మవారు

- చిన్నారులతో సరస్వతీ పూజ పుస్తకాల పంపిణీ





**జగ్గయ్యపేట, అక్టోబర్ 9 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని వి ఎస్ పి క్వార్టర్స్ వద్దకల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జేఎల్ఎం ఇన్చార్జ్ నాగరాజు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు చిన్నారులతో కలిసి సరస్వతీ పూజ నిర్వహించి అనంతరం చిన్నారులకు పుస్తకాలు పెన్నులను నాగరాజు దంపతులు అందించారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ పి ఉద్యోగ ప్రముఖులు జె వి ఎస్ డి ప్రసాద్ తదితరులుపెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.



# తాటిపర్తిలో సరస్వతీ మాతగా అపర్ణాదేవి దర్శనం

**గొల్లప్రోలు, అక్టోబర్ 9 మనం న్యూస్ :** గొల్లప్రోలు మండలంతాటిపర్తి శ్రీఅపర్ణాదేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా బుధవారం 7 రోజున బ్రహ్మశ్రీ ఆకొండి ప్రభాకర్ శాస్త్రి చేతులమీదుగా శ్రీ అపర్ణా అమ్మవారిని సరస్వతి మాతగా అలంకరించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కుంపట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. అలాగే పిల్లలకు పలక బలగము పుస్తకాలు పంపిణీ చేశారు. సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు యధావిధిగా భోజనం వసతి సౌకర్యాలు కమిటీ సభ్యులు పెద్దలు పెత్తందారులు కల్పించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు స్థానిక భక్తులు జనసేన వైసీపీ పార్టీలకార్యకర్తలు స్థానిక నాయకులు ప్రజలు సరస్వతీ మాతగా దర్శనమిత్తున్న శ్రీ అపర్ణాదేవి అమ్మవారిని దర్శించుకుని తరించారు.

# 11 కె.వి ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

### జగ్రామానికి 24 గంటలు విద్యుత్ సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, అక్టోబర్ 9 మనం న్యూస్ :** 25 లక్షల రూపాయలతో 11 కె.వి 24 గంటల విద్యుత్ సరఫరాకు ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం గ్రామం నుండి బర్రింకలపాడు గ్రామం వరకు ఆర్డీఎస్ స్కీమ్ ద్వారా 25 లక్షల వ్యాయంతో మంజూరైన 11కె.వి 24 కరెంటు ట్రాన్స్ఫార్మర్ ను బుధవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ రాధాకృష్ణ,ఏ.డి.ఈ రాజ్ కుమార్,కన్స్ట్రక్షన్ ఏ.డి.ఈ మధు ఏ ఈ ఈ శ్రీనివాసరావు ఎస్ఎల్ఏ వెంకటేశ్వర్లు సూపర్వైజర్ సునీల్,జె.ఆర్ లైన్ మెన్ వెంకటేశ్వర్లు మరియు కూటమినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక పరిపక్వత కోసం క్రీడలు దోహదం - ఆర్డీవో దాసిరాజు






**పాలకొల్లు, అక్టోబర్ 9, మనం ప్రతినిధి :** విద్యార్థులకు యువతకు మానసిక పరిపక్వత కోసం, దృఢత్వం కోసం క్రీడలు దోహదం చేస్తాయని నరసాపురం ఆర్డీవో దాసిరాజు అన్నారు. పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, టౌన్ హాల్ సంయుక్త ఆధ్వర్యంలో రుద్రరాజు పద్మరాజు మెమోరియల్ పేరుతో నిర్వహించిన టెన్నిస్ పోటీలు క్రీడల ముగింపు సభలో బుధవారం ఆర్డీవో ఆర్డీవో దాసిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్లేయర్లు ఎప్పుడూ మంచి యాక్టివ్ గా ఉంటారని ఆయన అన్నారు. మనదేశంలోని క్రీడాకారులను పూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడాకారులు తయారు చేయడం లక్ష్యంగా కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. మరో ముఖ్య అతిథి సిఐకే రజనీ కుమార్ మాట్లాడుతూ కొన్ని విద్య కేంద్రాల్లో ప్లేగ్రౌండ్స్ లేకుండా, క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం లేదని, ఈ తరుణంలో కాస్మో కల్చర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రతినిధులు క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఆర్డీవో దాసిరాజు, సిఐ రజిని కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, సత్యనారాయణ రాజు, భూన్ను రాజు, వర్మ, గొర్ల కృష్ణంరాజు, పడమట మావుళ్ళు తదితరులు పాల్గొన్నారు

# విజయవాడ హెడ్ పోస్ట్ ఆఫీస్‌ను విజయవాడ జనరల్ పోస్ట్ ఆఫీస్‌గా పేరు మార్పు




**గాంధీనగర్, అక్టోబర్ 9, మనం న్యూస్ :** విజయవాడ ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా జాతీయ తపాలా వారోత్సవాలు జరుగుతున్నాయని విజయవాడ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డి ఎస్ విఆర్ మూర్తి తెలిపారు. గాంధీ నగర్ పోస్ట్ ఆఫీస్ నందు బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ ను విజయవాడ జనరల్ పోస్ట్ ఆఫీస్ గా పేరు మార్చడం జరిగిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా స్విస్ రాజధాని బెర్ న్ యూనివర్సల్ పోస్టల్ యూనియన్ స్థాపన వార్షికోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 9న ప్రపంచ తపాల దినోత్సవాన్ని జరుపుకుంటామని 1869లో జపాన్లోని టోక్యోలో జరిగిన యుపియు కాంగ్రెస్ దేనిని ప్రపంచ తపాలా దినోత్సవం గా ప్రకటించిందని అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు తపాలా వేడుకల్లో ఉంటున్నాయని అనేక దేశాల్లోని పోస్ట్స్ కొత్త పోస్టల్ ఉత్పత్తులు మరియు సేవలను పరిచయం చేయడానికి లేదా ప్రచారం చేయడానికి ఈవెంట్లు ఉపయోగించుకుంటున్నారు అని తెలిపారు. ఇండియా పోస్ట్ సాంకేతిక అంశాలను అప్ గ్రేడ్,అభివృద్ధి చేయడం ద్వారా కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తన ఇంటర్ పేసును మారుస్తూ, అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా గతంలో కంటే ఈరోజు మరింత ముఖ్యమైన పాత్రను కలిగి ఉందని అన్నారు. 2024 లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ తన 150వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుందని అన్నారు. అంతేకాకుండా జాతీయ తపాలా వారోత్సవాలు కోసం రోజువారి ప్రోగ్రాం లు జరుగుతున్నాయని అన్నారు. మళ్లీ ఉత్తరాల రాద్దాం, అక్షరాలను మళ్లీ మంచి భావనతో యువతకు పిలుపునిద్దామని ఆయన అన్నారు. అక్టోబర్ 13వ తేదీన గుంటూరులో 'ఇండియా పోస్ట్ రన్ "అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని ప్రజలతోపాటు ఇండియా పోస్ట్ కుటుంబ సభ్యులలో ఆరోగ్య అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ తమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపర్ఇంటెండెంట్ ఎం. నరసింహస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, సీనియర్ పోస్టుమాస్టర్ ఫణి ప్రసాద్, డిప్యూటీ సూపర్ ఇంటెండెంట్ ఆసిఫ్, సాంబశివరావు పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వాలు నమోదు కోసం బిజెపి కార్యకర్తలతో సమావేశం



**కాట్రేనికోన, అక్టోబర్ 9 మనం న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలోని ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సమావేశం ముమ్మిడివరం టౌన్ అధ్యక్షులు కొయ్య దుర్గారావు అధ్యక్షతన జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకురు సూర్యనారాయణ రాజు, భారతీయ జనతా పార్టీ కోనసీమ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, జిల్లా సభ్యత్వం పరిశీలకు లు పాలూరి సత్యానందం, విచ్చేసారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేటుకూరు సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ప్రతి మండలానికి పదివేలు సభ్యత్వాలు చేసే విధంగా మండల అధ్యక్షులు చొరవ తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు దొరబాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని మండల స్థాయిలో మండలానికి 25 మంది క్రియాశీల సభ్యులతో మండల కమిటీలు ఏర్పాటు చేసేందుకు అన్ని వర్గాల వారిని మహిళను ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాలు చేయించవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గొలకోట వెంకటరెడ్డి, జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకటసుబ్బారావు, గనిశెట్టి బాబి మాస్టర్, కాట్రేనికోన మండల అధ్యక్షులు మట్టా సూరిబాబు, బిజెపి సీనియర్ నాయకులు అల్లూరి సత్యనారాయణ రాజు బసవ శ్రీహరిబాబు కోనే రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవిగా అమ్మవారు



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 9 మనం ప్రతినిధి :** దసరా శరన్నవ రాత్రుల మహోత్సవంలో భాగంగా 7వ రోజు బుధవారం హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం నందు కనుల పండగగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుస్తకాలు, పెన్నులు, పలకలు ఆలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతులు ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థినీ, విద్యార్థులను వారి తల్లదండ్రులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రానికి శరన్నవరాత్రులలో ఎంతో విశిష్టత ఉందనీ,అందుకే అశ్వయుధ శుద్ధ సప్తమి నాడు చదువుల తల్లిగా కొలువుదీరే సరస్వతీ దేవిని దర్శించుకునేందుకు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని దేవాలయ అర్చకులు చక్రావధానుల సీతారామానుజాచార్యులు అన్నారు. అమ్మవారిని సరస్వతి దేవి అలంకరణలలో పూజించడం వల్లన విద్య, కళలో నైపుణ్యం రాణిస్తారని, మూలా నక్షత్రం వలన చదువుల తల్లి సరస్వతి దేవిగా భక్తులు అందరూ కొలుస్తారన్నారు. కాగా కానుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్ లో సరస్వతీ దేవి విగ్రహ నిర్మాణ దాత కళ్ళేపల్లి నారాయణ రావు లక్ష్మీ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దన్నే దుర్గారావు, నూకల గంగాధరరావు, అంబళ్ల వెంకట రంగారావు, కుటుంబరావు, రామలక్ష్మి, దుర్గ, జయలక్ష్మి , శివ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సుధాకర్

**మైలవరం, అక్టోబర్ 09 మనం న్యూస్ :** సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సిహెచ్ సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఎం పార్టీ మైలవరం 8 వమండల మహాసభ విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఘనంగా జరిగింది. ముందుగా సీనియర్ పార్టీ నాయకులు వజ్రాల వెంకటరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రావుల సుబ్బారావు, సిహెచ్ సుధాకర్ ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్న వాడే నిజమైన కమ్యూనిస్టు అని, పేదల పక్షాన ఉంటూ పెత్తందారులపై పోరాటం చేసేది కమ్యూనిస్టులే అన్నారు. కులం, మతం, ప్రాంతం, భేదాలతో సంబంధం లేని మానవ సంబంధాలు బలపడేలా పనిచేయటమే సిపిఎం లక్ష్యమన్నారు. నేటి రాజకీయాల్లో అత్యంత భిన్నమైన పార్టీ సిపిఎం అన్నారు. కార్మిక కర్షక విద్యార్థి ఉద్యోగ ఉపాధ్యాయ అందరి పక్షాన మా పోరాటం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మైలవరంమండలకమిటీ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సుధాకర్, సభ్యులుగా వజ్రాల వెంకటరెడ్డి, రావూరి రమేష్, సంధి పాము ఇస్సాక్, రావుల సుబ్బారావు, గురజాల రామారావు, లనుఈ మహాసభ ఎన్నుకుంది. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, ఎన్ సి హెచ్ శ్రీనివాస్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపా దేవేంద్రనాథ్, సిహెచ్ సుబ్బారెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావు, లంక వెంకటేశ్వరరావు, వజ్రాల ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# మిన్నంటిన కూరగాయల ధరలు





**గొల్లప్రోలు, అక్టోబర్ 9 మనం న్యూస్ :** తెలుగు తెలుగు రాష్ట్రాలలోనూ ఉల్లిలేనిదే ఇల్లు గడవడం కష్టంగా మారుతుంది తెలుగు ప్రజలు పూర్వీకుల నుండి అన్ని గుంట ల్లోనూ ఉల్లి ఎరువుగా ఉపయోగిస్తారు అలాంటి ఉల్లిపాయలు ఇటీవల ఉల్లి ధరలు చుక్కలను తాగుతూ సామాన్యులకు అందని ద్రాక్షలా మారింది వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్టణం దేశంలోనే వాణిజ్య కేంద్రంగా ప్రసిద్ధి చెందింది ఇక్కడ అపరాలు ఎండుమిర్చి వేడుచెనగా ఉల్లి హోల్ సేల్ వ్యాపారులు గొల్లప్రోలు నుండి ఇతర ప్రాంతాల మార్కెట్లకు వాహనాల ద్వారా తరలిస్తూ సంవత్సరానికి వేల కోట్ల రూపాయలు వ్యాపార లావాదేవీలు సాగిస్తారు. అలాంటి టోక్ వ్యాపారు లావాదేవీలు సాగిస్తున్న గొల్లప్రోలు పట్నంలో ఉల్లిపాయలు కాయగూరల ధరలు గొల్లప్రోలు రాయవరం రోడ్‌లో చిల్లర వర్తక మార్కెట్లో నిలకడ లేని ధరలతో ఉల్లి కిలో 60 రూపాయలు టమాట కిలో 100 రూపాయలు బంగాళాదుంపలు కిలో50. పచ్చిమిర్చి కిలో 200. బీరకాయలు కిలో 80 రూపాయలు ధరపలుకు తుంటే హోల్సేల్ వ్యాపారుల వద్ద 10 కేజీల మేలు రకం బంగాళాదుం పలు 300.10. కేజీల టమాట 500.10 కేజీల బీరకాయలు 500.కేజీ పచ్చిమిర్చి 60 రూపాయలు ధరలు పలుకుతుంటే గొల్లప్రోలు చిల్లర వ్యాపారులు హోల్ సేల్ రేట్లు కన్నా కిలోకి 30. నుంచి 40. రూపాయలు అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిల్లర మార్కెట్లో వర్తక సంఘాల వ్యాపారులు ఇదేమిటి అని సామాన్యుల ప్రశ్నిస్తే సమాధానందురుసుగా వినిపిస్తూ అంతా మా ఇష్టం అన్నట్లుగా వ్యాపారం సాగిస్తున్నారు ఇంత జరుగు తున్న ధరలను నియంత్రించవలసిన అధికారులు గొల్లప్రోలు మార్కెట్ వర్గాల వైపు చూడకపోవటం పలు అనుమానాలకు దారితీస్తుంది ఇప్పటికే ఉల్లి కూరగాయల మార్కెట్లో ధరాగతా నికి ధనిక సామాన్య ప్రజల సైతం గొల్లప్రోలు చిల్లరవర్తక సంఘం మార్కెట్ వైపు చూడాలంటేనే బెంబేలెక్కిపోతున్నారు ఇప్పటికే తెలంగాణ మహారాష్ట్ర ప్రాంతాల నుండి ఉల్లి ఉత్పత్తులు అధికంగా పెరగడంకొత్త ఉల్లిపంట కర్నూలు జిల్లా నుండి తాడేపల్లి గూడెం రాజమండ్రి తుని నర్సీపట్నం అనకాపల్లి విశాఖపట్నం గొల్లప్రోలు హోల్ సేల్ మార్కెట్లకురావటంతో కొత్త ఉల్లిపాయలు హోల్సేల్ వ్యాపారులు 10. కేజీలు ఉల్లి గోలుటి రకం 300 ధర పలుకుతుంటే బళ్లారి క్వాలిటీ ఉల్లిపాయలు ధర10. కేజీలు 500 పలుకుతుంది దీనిపై పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు మంట పుట్టిస్తున్న కూరగాయలు ఉల్లి ధరలు అదుపు చేసే దిశగా స్థానిక రెవెన్యూ అధికారులు అడుగు ముందుకేసి గొల్లప్రోలు రాయవరం రోడ్డులో చిల్లర వర్తక వ్యాపారులు ఆగడాలకు అడ్డకట్ట వేయాలని స్థానిక ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో తీసిన కూలి పని కూరగాయలకు ఉల్లిపాయలకు సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అగ్నిబాధితులకు సహాయం

**పాలకొల్లు, అక్టోబర్ 9, మనం ప్రతినిధి :** పెదమామిడిపల్లి గ్రామంలో 3 తేదీన పరువు ఘటోత్కచుడుకి చెందిన నివాసం విద్యుత్ ప్రమాదానికి గురై దగ్ధమైంది విషయం తెలుసుకున్న పెదమామిడిపల్లి మెగా పవర్ ఫ్యాన్స్,జనసైనికులు చేబ్రోలు కృష్ణమోహన్ పరిం నవీన్ వెంటనే స్పందించి బాధితునికి రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ గుబ్బల సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా ప్రమాద బాధితులు పరువు ఘటోత్కచుడు గారికి 5 వేల రూపాయల నగదు సహాయం, 25 కేజీలు బియ్యం,నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా తులా రామలింగేశ్వర రావు మాట్లాడుతూ బాధితుని ఇల్లు చాలా దారుణంగా విద్యుత్ ప్రమాదానికి గురై కట్టుబట్టలు కూడా లేకుండా దగ్ధమైందని పెదమామిడిపల్లి గ్రామంలో ఎప్పుడు ఎవరికి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందరికన్నా ముందుండే పెదమామిడిపల్లి మెగా పవర్ ఫ్యాన్స్ చేబ్రోలు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమందికి అగ్ని ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రూపంలో వస్తు రూపంలో వస్త్రాల రూపంలో ఎంతోమందికి సహాయసహాలు అందించారని పర్యావరణానికి ఉపయోగకరంగా కొన్ని వందల మొక్కలు ఈ గ్రామంలో నాటారని మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి మరింత పేరు తెచ్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మెగా పవర్ ఫ్యాన్స్ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణమోహన్ జనసేన గ్రామ అధ్యక్షుడు పరిమి నవీన్,మట్టి ప్రియ బాబు



కాలేబు చిట్టి కాసులు, గొబ్బల కృష్ణ రామ్మోహన్,యండ్ర జయ బాబు,బొంతు పెద్దిరాజు, నన్నపోయిన గోపి,మాజీ ఎంపీటీసీ గుబ్బల సత్యనారాయణ మూర్తి గారు బిట్టా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం శ్రీ గురుదాం ధర్మక్షేత్రం వరకు పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, శ్రీదేవి దంపతులు




**జగ్గయ్యపేట, అక్టోబర్ 9 మనం న్యూస్ :** లోక కళ్యాణార్థం ప్రజలందరూ క్షేమంగా ఉండాలని, ఎటువంటి విపత్తులు జరగకుండా ఉండాలని, రైతులు అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఇటీవలే జరుగుతున్న ప్రకృతి విపత్తులు ఉపద్రవాల దృష్ట్యా ప్రజా శ్రేయస్సు కోరుతూ, నియోజక వర్గం, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కాంక్షిస్తూ జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, వారి సతీమణి శ్రీరామ్ శ్రీదేవి, వారి కుటుంబ సభ్యులు పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి మండలం లోని



బలుసుపాడు గురుధాం ధర్మక్షేత్రం వరకు పాదయాత్రను నిర్వహించారు. ఉదయం జగ్గయ్యపేట పట్టణంలోనీ బంగారు కోట్ల సెంటర్లో గల విఘ్నేశ్వర స్వామిఆలయం వద్ద నుండి పాదయాత్రగా బయలుదేరి బలుసుపాడు గ్రామంలో శ్రీ గురుదమ్ ధర్మక్షేత్రం వరకు కుటుంబ సమేతంగా శ్రేయోభిలాషులు, ఆత్మీయులు అందరితో కలిసి పాదయాత్ర చేశారు. అనంతరం గురుదంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని గురుధం వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా గురుధం వ్యవస్థాపకులు గెంటెల వెంకట రమణ అనుగ్రహభాషణ చేస్తూ ధర్మం విజయం కోసం అందరూ ప్రయత్నించాలని ఏ పదవులు అయినా ధర్మాన్ని గెలిపించేందుకు లక్ష్యం కావాలని పాదయాత్ర చేయటం కాయక తపస్సు అని ఏ తపస్సు అయినా ధర్మం విజయమే లక్ష్యం అని అన్నారు. ఇది చక్కగా అందరికీ మేలు చేస్తుందనిగెంటే ల వెంకటరమణ గురుదేవులు అన్నారు. పూజ మరియు హోమ కార్యక్రమాల్లో యువ నేత నియోజకవర్గ సమన్వయకర్త శ్రీరామ్ ధనుంజయ (చినబాబు )వారి సతీమణి శ్రీవల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడి అధ్యక్షురాలు ఆచంట సునీత, తదితర మహిళా నేతలు మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసిం హారావు తదితర తెలుగుదేశం నేతలు ప్రముఖులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఓఎన్జీసి వాహనాలు అడ్డగింత




**కాట్రేనికోన, అక్టోబర్ 9 మనం న్యూస్ :** ఉప్పూడి గ్రామానికి ఓఎన్జిసి అధికారులు గతంలో ఇచ్చిన హామీలను విస్మరించడంతోపాటు, ఉప్పూడి గంటి వారి పేట ఎదురుగా గతంలో ఓఎన్జిసి లీజుకు తీసుకున్న స్థలానికి సుమారు ఐదు సంవత్సరాల నుండి చెల్లించవలసిన భూమిశిస్తూ బకాయిలు ఇప్పటివరకు చెల్లించకపోవడంతో స్థానిక సర్పంచ్ రంబాల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుండి నిరసనను తెలియజేస్తూ ఓఎన్జిసి వాహనాలను కొత్తగా వేస్తున్న సైట్లోకి వెళ్లకుండా అడ్డగించి గ్రామస్తులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో ఉప్పూడిలో జరిగిన గ్యాస్ లీకేజీ కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, అప్పుడు గ్రామస్తులకు ఇచ్చిన హామీలను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. స్థానిక రైతులు మాట్లాడుతూ గతంలో జరిగిన ప్రమాద సమయంలో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హామీ ఇచ్చిన ఓఎన్జిసి అధికారులు తరువాత తమను ఏమాత్రం పట్టించుకోలేదని, ఓఎన్జిసి కార్యకలాపాల కోసం లీజుకు తీసుకున్న భూమిని తిరిగి తమకు అప్పగించే వరకు లీజు చెల్లించాల్సి ఉన్నా, ఓఎన్జిసి అధికారుల వద్దకు ఎన్నిసార్లు తిరిగినా తమను పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రస్తుతం చమురు కార్యకలాపాల కోసం డ్రిల్లింగ్ చేసేందుకు భారి వాహనాలలో పెద్దపెద్ద యంత్రాలను తలలించడం వలన రోడ్లు ధ్వంసం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బొబ్బిలి పాపారావు, మద్దిం శెట్టి, శ్రీనివాస, గొలకోటి మచర రావు, రంబాల త్రిమూర్తులు, మగాపు రామ కృష్ణ, జొన్నాడ రాజారావు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# అత్యాచారం నిందితుడను కఠినంగా శిక్షించాలి



- కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత

**గొల్లప్రోలు, అక్టోబర్ 9 మనం న్యూస్ :** పిఠాపురంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడు జాన్ దుర్గాడ జాన్ నుకఠినంగా శిక్షించాలని ప్రముఖ మహిళా న్యాయవాది కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వంగా గీతా విశ్వనాథం డిమాండ్ చేశారు ఆ బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు మైనర్ బాలికపై అత్యాచారంమరీ ఇంత ఘోరమా అన్నారు సమాజంలో బాలికకు రక్షణ కల్పించాలన్నారు పిఠాపురం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ ఇలాంటి దుర్మార్గ ఘటనలు ఎక్కడ జరగలేదన్నారు ముక్కుపచలారని మైనర్ బాలికను ఆటోలో సినిమా తరహాలో కిడ్నాప్ చేసి అత్యాచారం చేయడం దుర్మార్గమైన చర్యగా తెలిపారు. బాధితురాలకు వైయస్సార్ పార్టీ అండగా ఉంటుందని సమగ్రంగా అధికారులు దర్యాప్తు సాగించి నిందితుడను అతనికి సహకరించిన వారినిపోలీసులు కఠినంగా శిక్షించాలని పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జి శ్రీమతి వంగా గీతా విశ్వనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# జగ్గయ్యపేటరైతు బజార్‌లో సబ్సిడీ ధరపై టమాటాలు ఉల్లిపాయలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 9 మనం న్యూస్ :** జగ్గయ్యపేట రైతు బజార్‌లో వినియోగదారుల సౌకర్యం కోసం టమాటాలు ఉల్లిగడ్డలు సబ్సిడీ ధరలపై అమ్మకాలు ప్రారంభించినట్లు ఆఫీసర్ వెంకటరమణ తెలిపారు. రైతు బజార్ నందు వినియోగదారుల కోసం ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు ఆదేశాల మేరకు సబ్సిడీ ధర పై టమాటా 50రూ. ఉల్లిపాయలు 35రూ అందిస్తున్నట్లు రైతు బజార్ ఎస్టేట్ అధికారి రమణ తెలిపారు.





# అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు


**ఎలమంచిలి, అక్టోబర్ 9, మనం న్యూస్ :** ఎలమంచిలి మండలం గగ్గి పర్రు గ్రామంలో కుళాయి ట్యాంక్ గట్టు వద్ద ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గ అమ్మవారి 14వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామ జనసెన నాయకుడు బోణం పృధ్వీరాజ్, కుమారి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుంకుమ పూజలు కూడా నిర్వహించారు. అర్చకులు ప్రసాద్ ఆచార్యలు చే పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజలు అనంతరం గుడి దగ్గర కమిటీ కుర్రాళ్ళు సినిమా వేయడం జరిగింది.

# మద్యం షాపుల దరఖాస్తులకు గడువు పెంపు

**మైలవరం, అక్టోబర్ 09 మనం న్యూస్ :** ప్రొఫెషనల్ మరియు ఎక్సైజ్ మైలవరం పరిధిలో మైలవరం మండలం, రెడ్డిగూడెం మండలం, జి.కొండూరు మండలం, పది షాపులకు 8/ 10/ 24వ తేదీ నాటికి మొత్తం 263 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు అనగా 9/ 10/ 24న వచ్చినవి కలిపితే మొత్తం దాదాపు 300 పైగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మధ్యన షాపులకు దరఖాస్తు తీస్తే గడువు తేదీ 9/ 10/24 నుండి 11/10/ 24 వరకు పొడిగించడం జరిగిందని, ఆసక్తి గల అభ్యర్థులు వినియోగించుకోగలరు. లాటరీ తీసే తేదీ కూడా పొడిగించడం జరిగిందన్నారు. 11/ 10 /24 నుండి 14/10/24 స్వర్ణ కన్వెన్షన్, రింగ్ రోడ్ ఇబ్రహీంపట్నం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని తెలియజేస్తున్నారు. అభ్యర్థులు గమనించగలరని జయ శ్రీనివాస్ ప్రొఫెషనల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మైలవరం వారు తెలియజేయడమైనది.



# చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట/గండేపల్లి, అక్టోబర్ 9 మనం న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం, గండేపల్లి మండలం మురారి గ్రామంలో గుబ్బలమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ లక్ష్మీ దుర్గ దంపతులు చండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై వసంత్ దంపతులను ఆశీర్వదించి గుబ్బలమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి, జగ్గంపేట మండలాలు టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, పాలకుర్తి ఆదినారాయణ, గండేపల్లి తెలుగు యువత అధ్యక్షులు కుంచె రామకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, భూపాలపట్నం ప్రసాద్, గోరిజాల వెంకన్న దొర, కానుకొలను సతీష్, ఉండవల్లి బుల్లి రాజు, గద్దె అబ్బన్న, వాలిన బూసి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గుంతలు పూడ్చివేత

**మైలవరం, అక్టోబర్ 9 మనం న్యూస్ :** స్థానిక మండలంలో తోలుకోడు పంచాయితీ పరిధిలో ఉన్న ఆర్.అండ్.బి రోడ్డు గుంతలు పడడంతో అందులో వర్షపు నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలుగుతోంది అని తోలుకోడు తెలుగుదేశం యువ నాయకుడు దావులూరి సురేంద్ర కుమార్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటనే స్పందించి విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు సురేంద్ర కుమార్ గ్రామ కూటమి నాయకులతో కలిసి సొంత నిధులతో గుంతల్ని పూడిపించడం జరిగింది. యువ నాయకుడు చేసిన పనికి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

